## అలంపూర్ బరిలో
# విజయుడు

- బీఫారం అందజేసిన మంత్రి కేటీఆర్
- ఎర్రవల్లి చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు



పేరు : విజయుడు
విద్యార్హత: డిగ్రీ
జన్మదినం : 10-06-1977
జన్మస్థలం : పుల్లూర్ గ్రామం
తల్లి పేరు : సవారమ్మ
తండ్రి పేరు : కీ.శే. సవారన్న
భార్య పేరు : అనీల
సంతానం : ఇద్దరు మగపిల్లలు (హర్షవర్ధన్, గణేశ్)
వృత్తి : వ్యవసాయం
చిరునామా : పుల్లూర్ గ్రామం, ఉండవెల్లి మండలం, జోగుళాంబ గద్వాల జిల్లా

**కుటుంబ నేపథ్యం :** విజయ్ తల్లిదండ్రులకు ఏడుగురు సంతానం. వారిలో ఆరుగురు మగ పిల్లలు, ఒక ఆడ బిడ్డ. విజయుడు ఆరో సంతానం. విజయ్ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేశారు. ఎమ్మెల్సీ చల్లాకు దళిత సామాజిక వర్గంలో నమ్మకమైన అనుచరుడు.

**విద్యార్హత :** ఒకటి నుంచి 7వ తరగతి వరకు పుల్లూర్ ప్రభుత్వ పాఠశాలలో, 8వ తరగతి అలంపూర్‌లో, 9, 10 తరగతులు ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి పూర్తి చేశాడు. ఇంటర్, డిగ్రీ కర్నూల్ పట్టణంలో పూర్తి చేశాడు.



ఎర్రవల్లి చౌరస్తాలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## ఎర్రవల్లిలో
# బీఆర్ఎస్ సంబురం

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 7 : అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా విజేయుడికి మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఫారం అందజేయడంతో ఎర్రవల్లిలో ఎమ్మెల్సీ చల్లా అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. మరోసారి బీఆర్ఎస్ విజయం ఖాయమని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



# అభివృద్ధిని చూసి ఆదరించాలి

- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారు: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్ 7 : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలం నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 50మంది, గట్టు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొందరు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పల్లెలు ప్రగతి సాధిస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఆలోచించి అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలన్నారు. కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, వారిని నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, రామకృష్ణారెడ్డి, కృష్ణ, రాము, సంతోష్, బజారి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిచితుడు.. విజయుడు

- బీఫారం అందజేసిన మంత్రి కేటీఆర్

అలంపూర్, నవంబర్ 7: అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోడెదూడ విజయ్‌ను ఎంపిక చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఫారం అందజేశారు. నెల రోజులుగా అలంపూర్ నియోజకవర్గంలో నెలకొన్న ఉత్కంఠకు నేటితో తెరపడింది. ఉండవల్లి మండలం, పుల్లూర్ గ్రామానికి చెందిన విజయ్ 20 ఏండ్లుగా ఎమ్మెల్సీ చల్లాకు నమ్మకస్తుడిగా కొనసాగుతున్నాడు. దళిత సామాజికవర్గంలో నిజాయితీ గల వ్యక్తిగా నియోజకవర్గానికి సుపరిచితుడిగా ఉన్నాడు. వారం రోజులుగా ప్రచారంలో పాల్గొంటూ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎం చేయాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రి కేటీఆర్ బీఫారం అందించడంతో పార్టీ అండదండ, ఎమ్మెల్సీ ఆశీస్సులతో విజయ్ రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగనున్నారు.

# విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

గద్వాల, నవంబర్ 7 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ విధులు నిర్వర్తించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల పరిశీలకులు అజయ్, వి.నాయక్, దీపక్‌మిశ్రా, ఆర్.బాలకృష్ణన్, డీజీపీ అంజనీకుమార్, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్ పాల్గొన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అభ్యర్థుల సంఖ్య ఆధారంగా ఈవీఎంలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందిస్తామన్నారు. 18న రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడురోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. తనిఖీల్లో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో వీడియో తీయించాలన్నారు. ప్రచారానికి సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఓటర్ స్లిప్‌లు త్వరగా ముద్రించి పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ప్రతి రోజూ ఓటర్ స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన కేంద్రాలపై దృష్టి సారించి పెంచేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పులు త్వరగా పంచేందుకు కృషి చేస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి నింబధనల ప్రకారం అనుమతులిస్తున్నామన్నారు. పోలింగ్ శాతం తక్కువ నమోదైన కేంద్రాలను గుర్తించామని, ఆ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లోనుకావొద్దు

- ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి
- వందశాతం ఓటింగ్ లక్ష్యంగా..
- ఓటుహక్కు నమోదు అవగాహన ప్రచారం షురూ..
- యువతే కీలకం..
- చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి



స్వీప్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ క్రాంతి, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్

గద్వాల, నవంబర్ 7 : ప్రజలు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటుహక్కు నమోదు అవగాహన ప్రచార వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో వందశాతం ఓటింగ్ లక్ష్యంగా ఓటరు చైతన్య రథం ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు. ఓట్ ఫర్ ష్యూర్(నేను కచ్చితంగా ఓటు వేస్తాను) అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. చైతన్య రథం ప్రధానంగా మార్కెట్లు, బస్‌స్టేషన్లు, కాలనీలు, తండాల్లో ప్రచారం చేస్తుందన్నారు. ఓటు విలువైన ఆయుధమని, ప్రలోభాలకు లోనై అమ్ముకోవద్దని సూచించారు. కుటుంబీకులు, గ్రామస్తులకు అవగాహన కల్పించి చైతన్యం తెచ్చే బాధ్యత యువతపైనే ఉన్నదన్నారు. ప్రజల చేత ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వమే ప్రజాస్వామ్య ప్రభుత్వమన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా? లేదా? ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలో ఉందో తెలుసుకోవాలన్నారు. ప్రలోభాలకు గురి చేసే ఘటనలు ఎదురైతే సీ-విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాసులు, అధికారులు రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదో రోజు 19 నామినేషన్లు

- కొల్లాపూర్‌లో నాలుగు.. జడ్చర్లలో నాలుగు
- నాగర్ కర్నూల్, అచ్చంపేటలో నిల్

మహబూబ్‌నగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఆదివారం మినహా మిగతా రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు నా మినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఐదోరోజు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 19 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆయా నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఇంకా నామినేషన్లకు మూడు రోజులు గడు వు మాత్రమే ఉంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులంతా 9వ తేదీన నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మిగతా పార్టీ అభ్యర్థులు కూడా అదే రోజు నామినేషన్ వేసే అవకాశం ఉంది. కాగా కొల్లాపూర్‌లో రామస్వామి, నీలం కృష్ణయ్య, తలారి బాలవర్ధన్ స్వతంత్ర అభ్యర్థులుగా, ఆది సంధ్యారాణి ధర్మసమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో బహుజన ముక్తి పార్టీ నుంచి ఇమ్మడి ఆనంద్, బీజేపీ నుంచి చిత్తరంజన్‌దాస్, సీపీఐ నుంచి వెల్జాల్ బసవయ్య, శంకర్‌నాయక్ నామినేషన్ వేశారు. గద్వాల నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున సుబ్బారావు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన రంజిత్‌కుమార్, దేవరకద్రలో స్వతంత్ర అభ్యర్థి రాము, ధర్మసమాజ్ పార్టీ నుంచి జం గయ్య, కల్వకుర్తిలో నేష్నలిస్టు కాంగ్రెస్ నుంచి రాంచంద్రునాయక్, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు నుంచి కిరణ్‌కుమార్, అలంపూర్‌లో సత్వంత్ర అభ్యర్థి మేరమ్మ, బీజేపీ తరపున మాదన్న, మక్తల్‌లో బీఎస్పీ నుంచి దశరథ్, మహబూబ్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థిగా మున్నూరు రవి, వనపర్తిలో ధర్మ సమాజ్ పార్టీ తరపున బంకల ఎల్లయ్య నామినేషన్లు దాఖలు చేశారు.